COMMUNIST PARTY OF INDIA (MARXIST)
Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

తేది: 25.08.2021

# భూబ్యాంకుల ఆలోచనను ఉపసంహరించుకోవాలి
# భూ బ్యాంకులంటే పేదల భూములు లాగేసుకోవడమే
## పేదల భూముల రక్షణకు ఉద్యమించాలి
### – సీపీఐ(ఎం) రాష్ట్ర విస్తృత సమావేశం డిమాండ్

భూ బ్యాంకుల పేరుతో పేదల భూములు లాగేసుకోవడానికి టీఆర్ఎస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే భూ అమ్మకాల పేరుతో పేద ప్రజలకు ఇచ్చిన అసైన్డ్‌మెంట్ భూములు, పేదలు సాగుచేసుకుంటున్న భూములను ప్రభుత్వం లాగేసుకుంటున్నది. పేదలకు భూములు లేకుండా చేసేందుకే టీఆర్ఎస్ ప్రభుత్వం భూ బ్యాంకులకు సిద్ధమైంది. భూబ్యాంకుల విధానాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర ప్లీనం తీవ్రంగా వ్యతిరేకిస్తూ తీర్మానం చేసింది. ఈ రోజు రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు బి వెంకట్ అధ్యక్షతన జరిగిన ఆన్‌లైన్ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రసంగించారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం దళిత, గిరిజనులకు మూడు ఎకరాల భూమి ఇస్తానన్న హామీని విస్మరించి పేదల భూములను లాగేసుకుంటున్నది. పేదలకు ఇచ్చిన అసైన్‌మెంట్ భూములను అభివృద్ధి కార్యక్రమాల అవసరం పేరుతో లక్షల ఎకరాలను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నది. జిల్లాకు 1000 ఎకరాలు అమ్మాలనే టీఆర్ఎస్ ప్రభుత్వ ప్రమాదకర నిర్ణయంతో పేదలు సాగులో ఉన్న భూములను తీసుకుంటున్నారు. రైతు వేదికలు, గ్రామ హరితవనాలకు పేదల భూములనే ప్రభుత్వం తీసుకుంటున్నది. ఇప్పుడు భూబ్యాంక్ అంటే పేదల భూములను ప్రభుత్వం కబ్జా చేయడం తప్ప, మరొకటి కాదని తమ్మినేని విమర్శించారు.

వామపక్షాల ఒత్తిడితో వచ్చిన 2013 భూసేకరణ చట్టానికి తూట్లు పొడిచి జీవో111ను తెచ్చింది. ఆ జీవో ఆధారంగా వేల ఎకరాల భూములను ఒప్పందాల ముసుగు పెట్టి బలవంతంగా లాగేసుకున్నది. ఇప్పుడు ఆ జీవోను ఉపసంహరించుకుంటామని హైకోర్టుకు చెబుతున్నది. దళితులు, ఆదివాసీలు, బలహీనవర్గాలు, ఇతర పేదలు సాగులో ఉన్న భూములను స్వాధీనం చేసుకోవడానికే భూ అమ్మకాలకు, భూబ్యాంకులకు టీఆర్ఎస్ ప్రభుత్వం సిద్ధమైంది.

సాగులో ఉన్న అటవీ భూములకు సాగుపత్రాలు ఇవ్వకుండా చట్టధిక్కారానికి పాల్పడుతూ సాగుదారులను అటవీ భూముల నుండి తొలగిస్తూ ఆదివాసీలు, ఇతర పేదలపై రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నది. మండల, పట్టణ కేంద్రాలకు ఐదు కిలోమీటర్ల లోపు వరకు సాగులో ఉన్న పేదలకు పట్టాలు ఇవ్వకుండా అనేక రకాలుగా హింసిస్తున్నారని తమ్మినేని అన్నారు.

పేదల భూముల పట్ల టీఆర్ఎస్ వైఖరిని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నది. భూబ్యాంకులు, భూఅమ్మకాల ఆలోచనను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. సాగులో ఉన్న అర్హులందరికీ తక్షణమే పట్టాలు ఇవ్వాలని, పేదల భూములకు అండగా సీపీఐ(ఎం), ప్రజాసంఘాలు నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. సెప్టెంబర్‌లో జరిగే రాష్ట్ర వ్యాపిత ఉద్యమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తమ్మినేని కోరారు.

**బాబూరావు**
**ఆఫీస్ కార్యదర్శి**